
ప్రజాశక్తి
గురువారం 11 జులై 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





డిఎస్‌పి దంపతులకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డిఎస్‌పి ఎ శ్రీనివాసులు దంపతులు బుధవారం పట్టణంలోని వాసవి నగర వినాయకుని ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వాసవి నగర్ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్యులు డిఎస్‌పి దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిఎస్‌పి దంపతులను వాసవి నగర్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. డిఎస్‌పి మాట్లాడుతూ వాసవి నగర్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. తనపై వాసవి నగర వాసులు ఎంతో ప్రేమను చూపించారన్నారు. ఆర్యవైశ్యులు సేవాభావం కలవారని కొనియాడారు. ఆర్యవైశ్యుల్లో తనకు మంచి మిత్రులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో వాసవి నగర్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



డిఎస్‌పి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

కార్పొరేషన్ 'ఫోర్జరీ' కథ కంచికేనా..!

కమిషనర్ బదిలీతో అనుమానాలు -300ఫైల్స్ నకిలీవేనా

మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసిన విషయం తెలిసిందే..దీనిపై వేగంగా విచారణ సాగుతోంది.మున్సిపల్ అధి కారులు, విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. 2022అక్టోబర్ నుంచి ఇప్పటి వరకూ సుమారు 300ఫైల్స్ కమిషనర్ సంత కాలతో ఫోర్జరీ జరిగినట్లు తెలు స్తుంది. ఇలాంటి సమయంలో కమిషనర్ బదిలీ అయ్యారు. దీంతో అక్రమాలకు పాల్పడిన వ్యక్తులు కాస్త ఊపిరి ల్చుకున్నట్లు కనిపి స్తుంది. ఫోర్జరీ కేసులో అవినీతి పరులను వదిలే ప్రసక్తి లేదం టూ టిడిపి నాయ కులు హెచ్చరి స్తున్నారు. ఏమి జరుగు తుందో చూడాలి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు కార్పొరేషన్‌లో అవినీతికి అలవాటుపడ్డ కొందరు వైసిపి కార్పొ రేటర్లు, నేతలు, మున్సిపల్ అధి కారులు భారీ ప్రణాళిక పెట్టారు. నెల్లూరు నగరంలోని భవనాలు, అపార్ట్‌మెంట్లకు మార్ట్‌గేజ్ విడుదల చేసే విషయంలో భారీ అవినీతికి పాల్పడ్డారు.2022 అక్టోబర్ నుంచి కొందరు వైసిపి నాయకులు ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. వైసిపిలో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపిలోకి రావడం కొందరు వైసిపి నాయకులు, కార్పొరేటర్లు,నేతలకు అభయం ఇవ్వడంతో ఈ ఫోర్జరీ వ్యవహారం స్పీడు అందుకున్నట్లు తెలిసింది. నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 246ఫైల్స్, స్టాన్‌హౌస్‌పేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 46, బుజబుజ నెల్లూరులో 8ఫైల్స్ సంతకాలు అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన వెంటనే కమిషనర్



వికాస్‌మర్మత్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో కార్పొరేషన్ అధికారులు ఈ సంఘటనపై విచారణ జరిపారు. మొత్తం రికార్డుల్లో నెల్లూరు మద్రాసు బస్టాండ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోనే ఎక్కువ ఫైల్స్ నడిచాయి.ఒక్కో ఫైల్ మార్ట్‌గేజ్ ఇవ్వడానికి వైసిపి నేతల ఒత్తిడితో కొందరు మున్సిపల్ అధికారులు రూ.10లక్షల నుంచి రూ.25లక్షల వరకు డిమాండ్ చేసి తీసుకున్నట్లు సమాచారం.ఇప్పటికే విజిలెన్స్ అధికారుల విచారణలో అనేక విషయాలు బయటకొచ్చాయి. ఈకేసును ఒంగోలు విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. దాదాపు రూ.15కోట్ల నుంచి 20కోట్ల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఈ వ్యవహారంలో ఆ పార్టీలోని కొందరు కార్పొరేటర్లు, నేతలు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నట్లు తెలుస్తుంది.అనేక మంది భవన యజమానులకు, అపార్ట్ మెంట్ యజమానులకు సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. ఈసర్టిఫికెట్లు నకిలీవా, ఒరిజనలా తెలుసుకోలేక సతమ తమవుతున్నారు. తాము లంచంగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ కొందరు ప్రయివేటు ఇంజినీర్లు, బయట వ్యక్తులు ఒత్తిడి చేస్తున్నారు. తాము మున్సిపల్ అధికారులకు ఇచ్చే శామని తమకేమి సంబంధం లేదంటూ బుకాయిస్తున్నారు. ఈ కేసు ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. కమిషనర్ కూడా తన సంతకం ఫోర్జరీ అవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని భావిస్తున్న క్రమంలో కమిషనర్ బదిలీ అయ్యారు. ఆయన బదిలీతో ఈ కేసు నీరు గారి పోతుందని కొందరు భావిస్తు న్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు ఫిర్యాదు చేశారు.కొత్తగా వచ్చే కమిషనర్ అయినా దీనిపై చర్యలు తీసుకునేలా టిడిపి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏమి జరుగుతుందో చూడాలి.



మొక్కనాటుతున్న జనసేన నాయకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

పుట్టిన ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం .. పర్యావరణాన్ని కాపాడుదామని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా బుధవారం నగరంలోని 29వ డివిజన్ గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు మొక్కలు, పెన్నులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మొగరాల సురేష్, బీజేపీ వేదాయపాలెం డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున, టీడీపీ డివిజన్ ఇంచార్జ్ చెంచయ్య, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి గంగాధర్, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ భాష , 29వ డివిజన్ ఇంచార్జ్ భీమయ్య , జనసేన నాయకులు శేషయ్య, సుబ్రహ్మణ్యం,శ్రీధర్ ఉన్నారు.



ఎంఎల్‌ఎను కలిసిన ఆర్యవైశ్యులు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావును వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన అధ్యక్షులు కోటా నరసింహం, ఆర్యవైశ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 21న సా యంత్రం 5 గంటలకు శ్రీ వాసవి గ్రంథాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వ రరావుకు నగర ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో అభినందన సభ జరపాలని నిర్ణయించి ఆహ్వానించారు.

గంజాయి స్వాధీనం

పలువురు అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : జనార్ధన్‌రెడ్డి కాలనీ సమీపంలోని శ్మశాన ప్రాంతంలో నిల్వ ఉంచి అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న 2 కేజీల 200 గ్రాముల గంజాయిని నవాబుపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయినీ అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 5 మంది ముఠా సభ్యులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అడిషనల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య ఈ అక్రమ గంజాయి తరలింపు, ముద్దాయిలను అరెస్టు చేసిన విధానాన్ని మీడియాకు వివరించారు. ఆమె మాట్లాడుతూ ఏపిని డ్రగ్స్ రహిత రాష్ట్రముగా తీర్చిదిద్దే క్రమంలో గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో నగరంలో పోలీసులు నిఘాబృందాలు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారన్నారు. పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలల్లో పక్కా సమాచారం తెలిసిందన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య పర్యవేక్షణలో నగర డిఎస్‌పి డి. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నవాబుపేట పోలీసు స్టేషన్ ఎం.బాబి బందముతో గంజాయి అక్రమ రవాణాదారులపై దాడులు నిర్వహించి సరకును సీజ్ చేశామన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో కోవూరు , మండపాల సెంటర్ ప్రాంతానికి చెందిన షేక్ ఇర్ఫాన్‌నగరంలోని జనార్ధన్‌రెడ్డి కాలనీ ప్రాంతానికి చెందిన షేక్ నాయబ్ , నగరంలోని మూలాసాహెబ్ వీధి ప్రాంతానికి చెందిన ఈగ వినయ్ , కుక్కలగుంట ప్రాంతానికి చెందిన సయ్యద్ గుల్షన్ , కోటమిట్ట ప్రాంతానికి చెందిన షైక్ షాహిద్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసు చేధనలో కీలక పాత్ర పోషించిన నవాబ్ పేట సి.ఐ. ఎం. బాబి , సిబ్బంది సి.హెచ్, చంద్రావతి ఉమన్.యస్.ఐ, యస్.ఎ, రహిమాన్ యస్.ఐ. సిబ్బంది ఆర్.వి.రత్నయ్య, యస్.సురేంద్ర బాబు, బి, మోహన్ బాబు, ఎం, వేణు, జి, మస్తాన్, పి. వెంకటేశ్వర్లులను ఎస్‌పి అభినందించారన్నారు.

మంచినీటి సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు : సబ్ కలెక్టర్ విద్యాధరి కందుకూరు సబ్ డివిజన్, మున్సిపల్ పరిధి లో గల మంచినీటి సరఫరా, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. మంచినీటి సరఫరా జరిగే సమయంలో ప్రీ క్లోరిన్ పరిక్షలు నిర్వహించాలని కోరారు. సకాలంలో చెత్తను తొలగిం చి రోడ్ల పై చెత్త లేకుండా చేయాలన్నారు.. బ్లాక్ స్పాట్లు గుర్తించి పర్యవేక్షించాలన్నారు.

భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కనిగిరి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి కందు కూరు వాస్తవ్యులు అనుముల.వెంకట రామకష్ణ ధపతులు జాహ్నవి రూ 101, 116 విరాళం అందజేశారు. అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు. కెఎస్. వెంకటేశ్వరు ్ల(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం. వీరాస్వామి పాల్గొన్నారు.

గుడ్లూరులో చెత్త తొలగింపు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారి పక్కన భారీ ఎత్తున పోగుపడి ఉన్న చెత్తను ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్ శంకర్ పంచాయతీ అధికారులు సహకారంతో జెసిబి తో చెత్తన తొలగించి పరిశుభ్రం చేయించారు. ఎంఇఒ కార్యాలయం పక్కన ఉన్న దానిని పక్కన ఉన్న చెత్తను బుధవారం తొలగించారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు జిల్లా పరిషత్ స్కూల్లో 1973-74 బ్యాచ్‌లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 5000 ల చొప్పున ప్రోత్సహక బహుమతులు బధవారం అందజేశారు. 50 ఏళ్ల గోల్డెన్‌జూబ్లీ సంబరాల సందర్భంగా ఆ బహుమతులను ఇచ్చారు. గోల్డెన్ జూబ్లీ సంబరాలు ఒవి రోడ్డు లోని రవి గార్డెన్స్ లో జరుపుకొన్నారు. 10 వ తరగతి లోని ఉపాధ్యాయులను గుర్తు చేసుకున్నారు. 50 ఏళ్ల గుర్తుగా జ్ఞాపికలు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు మంచిరాజు. మురళీ, ముచ్చెలి. ఉమా, సంధాని బాషా,దోనవల్లి రమేష్,పామూరి శ్రీను, రామమూర్తి, శశిధర్, ఉప్పుటూరి వరప్రసాద్, పువ్వాడి. రమణయ్య పాల్గొన్నారు.



టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేయాలి

నెల్లూరు : భరతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధులు టిప్పు సుల్తాన్ విగ్రహం నగరంలో ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అనుమతి ఇవ్వాలని పలు ప్రజాసంఘాల నాయకులు కొరారు. బుధవారం నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్ నందు వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియాఉల్ హక్ మాట్లాడారు. ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శానవాజ్, ఎస్ డి పి ఐ జిల్లా అధ్యక్షులు అజీజ్, దిశా ప్రొటెక్షన్ జిల్లా కార్యదర్శి సోను, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సీమ, ఉమర్, రాహుల్, హసన్, అశ్వఖ్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎం భాష, రియాజ్, బాబా, రసూల్ ఉన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు : ఇంటి తాళాలు పగలకొట్టి చోరీకి పాల్పడి తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడిని అరెస్టు, చోరీ సొత్తు స్వాధీనం వివరాలను మీడియాకు వెల్లడించారు. బాలాజీనగర్ సిఐ ఎల్ వీర నాయక్ మాట్లాడుతూ జల్సాలకు, వ్యసనాలకు అలవాటు పడి దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న బాలాజీనగర్ ప్రాంతం సిఆర్‌పి డొంకకు చెందిన షేక్ మస్తాన్‌ను చింతా రెడ్డిపాళెం క్రాస్ రోడ్డు వద్ద అనుమానాస్పందంగా ఉండటంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. విచారణలో చెడు వ్యాసనాలకు, జల్సాలకు బానిస అయి కూలి పనులకు వెళ్ళగా వచ్చే డబ్బులు సరిపోక సరిపోకా సులభ పద్దతిలో డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశ్యం తో తాళం వేసి ఉన్న ఇంటిని చూసి తాళాలు పగలకొట్టి దొంగతనానికి పాల్పడుతుండేవాడని గుర్తించామన్నారు. గతంలో 2013 లో మైనర్ బాలునిగా ఉన్నప్పుడు సహచరులతో కలిసి ఇళ్ల తాళాలు పగలకొట్టి దొంగతనం చేయగా బాలాజీ నగర్ పోలీసులు అరెస్ట్ చేసి తిరుపతి హోమ్ కు పంపిచామన్నారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసే సమయానికి అతని వద్ద రూ. 2.79 లక్షల విలువ చేసే బంగారు చెవి కమ్మలు - 18 జతలు , బంగారు చెంపసరాలు 1 జత, బంగారు చైను ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని అరెస్టు చేసేందుకు ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందిని జిల్లా ఇన్‌చార్జీ ఎస్‌పి అభినందించారన్నారు.



చేనేతల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ

నెల్లూరు సిటీ : చేనేతల పరిస్థితి రోజురోజుకు ధీనంగా తయారవు తుందని సరైనటువంటి వృత్తి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చేనేత కార్మికులపై ఉన్న 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పముజుల దశరథ రామయ్య పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశం బుధవారం సంతపేటలోనీ సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన నిర్వహించారు.

విధుల్లోకి తీసుకోవాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న అర్హత సాధించిన వారు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ల ఖాళీల భర్తీకీ 2002లో అప్పటి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ పరీక్షలకు హాజరై ఉత్తీర్ణత సాధించిన తమను విధుల్లోకి తీసుకోవాలంటూ నగరంలోని డిఎంఅండ్ హెచ్ఒ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేపట్టారు. అనివార్య కారణాల వల్ల ఉద్యోగ నియామకాలు విడతల వారీగా అధికార యంత్రాంగం చేపట్టిందని, ఆ సమయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధుల్లో ఉన్న ఓ అధికారిణి 2021 ఆగష్టు 18వ తేదిన 24 మందికి నియామకపు ఉత్తర్వాలను కోర్టు ఉత్తర్వాల మేరకు అభ్యర్థులకు అందజేశారన్నారు. 2022వ సంవత్సరం డిసెంబరు 4వ తేదిన 74 మందికి నియామకపు ఉత్తర్వాలు జారీ చేశారన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు మేరకు రోస్టర్ విధానం అమలు చేయకుండా తక్కువ మార్కులు వచ్చిన వారికి, రిజర్వేషన్ అమలు చేయకుండా నియామకాలు చేపట్టారన్నారు. ఈ సమయంలో అక్రమాలు చోటు చేసుకోవడం వల్ల తమకు అన్యాయం జరిగిందంటూ కొంత మంది హెల్త్ అసిస్టెంట్లు ఆందోళన చేశారు.

వారికి జరిగింది అన్యాయమే..

డాక్టరు ఎం.పెంచలయ్య , డిఎంహెచ్ఒ

పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించినప్పటికీ ఉద్యోగ నియామకం అవకాశం లేకుండా పోవడం అన్యాయమే. అయితే ఈ నియామకాలకు తనకు ఎటువంటి సంబంధం లేదు. తనకు ముందు పనిచేసిన అధికారిణి నియమకపు ఉత్తర్వాలు ఇచ్చింది. ఏ విధంగా నియకమాలు చేపట్టింది తనకు తెలియదు. కోర్టు ఉత్తర్వాల మేరకు విధుల్లోకి తీసుకొనేందుకు ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీలు లేవు. ఈ మాటలే విచారణ అధికారులకు చెప్పాము.. ఉన్నతాధికారులు ఏ విధంగా ఆదేశాలు జారీ చేస్తే ఆ మేరకు వాటిని అమలు చేస్తాం.

'టిఆర్ఆర్'లో కొనసాగుతన్న అడ్మిషన్ల ప్రక్రియ

ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు ఆటంకం లేకుండా కొనసాగించేందుకు కళాశాలలో చేరే ప్రతి విద్యార్థికి రూ 2000 కళాశాల ఫీజు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఇతర సిబ్బంది చెల్లించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని కందుకూరు ,పరిసర ప్రాంత విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని మౌలిక వసతులు, అనుభవం గల అధ్యాపక బందం, విశాలమైన క్రీడామైదానం, హాస్టల్ వసతితో పాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే విభిన్న కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓ. వెంకటేశ్వర్లుని జూనియర్ కళాశాల సిబ్బందిని మర్యాద పూర్వకంగా కలిశారు.

పోర్టులో అధునాతన ట్రక్ వీల్ వాషింగ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో అధునాతనమైన ట్రక్ వీల్ వాషింగ్ కేంద్రం లాంచ్ అయింది. మంగళవారం ట్రక్ వీల్ వాషింగ్ కేంద్రాన్ని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టులో ఏర్పాటు చేసిన కొత్త వీల్ వాషింగ్ సదుపాయం అత్యంత అధునాతనమైనదని చె ప్పారు. ఈ వీల్ వాషింగ్ ఆయిల్ స్కిమ్మర్, కడిగిన నీటి నుంచి వేరుచేసే ఆటోమేటిక్ సెన్సార్ ఆధారిత సాంకేతికతను కలిగుంటుందని తెలిపారు. అంతేకాకుండా నీటి వినియోగాన్ని తగ్గించడానికి, కడిగిన నీటిని రీసైక్లింగ్ చేయడం ద్వారా తిరిగి ఉపయోగిం చుకునే సదుపాయాన్ని కలిగి ఉందని తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెచ్ఆర్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ గణేష్ శర్మ, కార్పొరే ట్ అఫైర్స్ హెడ్ కె.ఎం. రామ్, ఇతర అన్ని విభాగాల హెచ్ఒడిలు, హెచ్ఒ ఎస్‌లు, సివిల్ కన్ స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఎన్విరాన్‌మెంట్ హెల్త్ సేఫ్టీ బృందాలు పాల్గొన్నాయి.



12న 'అమ్మ పేరిట ఒక మొక్క'

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో "అమ్మ పేరిట ఒక మొక్క" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నగరంలోని కేంద్రీయ విద్యాలయం ప్రాంగణంలో ఈ నెల 12వ తేదిన ప్రారంభోత్సవ కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి ఓ ప్రకటనలో తెలిపారు.

అంగన్‌వాడీల ఆందోళన

కోర్కెల దినోత్సవం సందర్భంగా ర్యాలీ - హామీలను అమలు చేయాలని డిమాండ్



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలో సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంకమ్మ గుడి వద్ద ఉన్న మున్సిపల్ పార్కు నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నాకు యూనియన్ నాయకులు రహమతుల్నిసా అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్‌కె గౌస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళ కాలంలో ఐసిడిఎస్‌కు కేటాయించాల్సిన బడ్జెట్ కోత పెట్టిందని, 300 కోట్ల బడ్జెట్ తగ్గించిందని విమర్శించారు. అనంతరం డిమాండ్లతోటి కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కందుకూరు పట్టణ ఏ ,బి సెక్టార్ కందుకూరు మండల వన్ టూ సెక్టార్ అంగన్వాడీలు పాల్గొన్నారు, పద్మ, అనురాధ, చెంచులక్ష్మి, కే కేశవ కుమారి ,ధనలక్ష్మి, షాహినా ,శశి, ఉమామహేశ్వరి ,మస్తానమ్మ పాల్గొన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు రామ్మూర్తి,టి వెంకట్రావు పాల్గొన్నారు.

గుడ్లూరు : ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీ మేరకు జీతాలు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద, సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం గుడ్లూరు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అంగనవాడి ఆందోళనకు సిపిఎం నాయకులు దామ కష్ణయ్య, ఎం వెంకటేశ్వర్లు, జి స్టాలిన్ మద్దతు తెలియజేశారు. సిఐటియు మండల అధ్యక్షురాలు షేక్ పద్మజ అంగనవాడి నాయకులు గీత, ఎస్.కె అమీర్ నిషా, రమాదేవి, మరియా, లలిత, చిలకల మీనా, చిన్నమ్మాయి, భారతి, మంత తులసి, ఎస్.కె కాజా బి, జి రాధమ్మ ఎం దయమ్మ ఉన్నారు.



ఉలవపాడులో..

ఉలవపాడు : అంగన్‌వాడీ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు కోర్కెల దినోత్సవ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి అధ్యక్షత వహించింది. జీవీబీ కుమార్ మాట్లాడారు.అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం పద్మ, కత్తి బుజ్జమ్మ ,ఎస్.గీత,ఆర్. జయ, సురేఖ, కల్యాణి, ఏ. నాగమణి, సిహెచ్ పద్మజ, తిరుపతమ్మ,మారుతమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం లింగసముద్రం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై, అంగన్‌వాడీలు, ఆశాల సమస్యలపై స్పందించి వారికి వేతనాలు పెంచాలన్నారు. అనంతరం లింగసముద్ర మండల జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, అన్ని ఎఫ్ఆర్ఎస్ యాప్‌లను రద్దుచేసి ఒకే యాప్ ఏర్పాటు చేయాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, జూలై నెల నుండి వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో చిరు తోటి ప్రభావతి,వై ప్రమీల,ఎస్ కే ఫరీమా,వై కష్ణకుమారి, కె సుగుణ ఎస్ మాధవి,మైలా మధులత, ధనలక్ష్మి పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ కొండలరావు ఆందోళనకు మద్దతు తెలిపారు.



లింగసముద్రంలో..

వలేటివారిపాలెం : అంగన్‌వాడీలు, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్క రించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహశీల్దార్ నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు సిఐటియు మండల నాయకురాలు ఎం జయలక్ష్మి అధ్యక్ష వహించారు. ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్ సరస్వతి మాట్లాడారు. జివిబి కుమార్ మాట్లాడుతూ నూతనంగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలు, ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్ సరస్వతి మాట్లాడారు. నాయకులు ఎ రాధ, ఎఅరుణ, జి జ్యోతి, ఎస్.సంపూర్ణ, కె. చెంచులక్ష్మి, డి సుజాత, ఎ. పార్వతీ, శిరోమణి, సుమలత, ఆశావర్కర్లు ఎల్. పద్మ, పి లక్ష్మీరాజ్యం, రమాదేవి, వరలక్ష్మి, వై ఆశమ్మ దానమ్మ పాల్గొన్నారు.



గుడ్లూరులో..



వలేటివారిపాలెంలో..

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు తగదు..

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల అనంతరం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలను బలవంతంగా రాజీనామాలు చేయించడం, అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేయడం, రాజకీయ వేధింపులకు పాల్పడటం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, అటువంటి చర్యలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల హక్కుల కోసం ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా అంగన్‌వాడీలు, పలు రంగాలకు చెందిన కార్మికులతో కలిసి నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నాకార్యక్రమం చేపట్టారు. ముందుగా దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకోని నగరంలోని వి ఆర్ సి గ్రౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ గా పని చేస్తున్న ఆశ, అంగనవాడి, మధ్యాహ్నం భోజన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, కష్ణపట్నం పోర్టు నందు కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు టీవీ ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాతమ్మ, అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, కే. సురేష్, రాజా పాల్గొన్నారు.



నెల్లూరులో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం



ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి ఆర్ఓ ప్లాంట్‌ను మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు ప్రారంభించారు. బుధవారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లిలో స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులను ఆయన పరిశీలించి పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతల సాయం మరువలేనిదని, బిజ్జంపల్లి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ కు సహాయం అందించిన కొత్తపల్లి గ్రామ అంబవరపు బలరామిరెడ్డి తండ్రి పుల్లారెడ్డి అందజేశారని వారి సహకారం సంతోషదాయకమని అభినందించారు. అలాగే స్కూల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులు వేగవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్‌కు తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎం.సుందర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ కంభం'ను కలిసిన ఎపిఎన్‌జిజిఒ అధ్యక్షులు



ప్రజాశక్తి-కలిగిరి : వింజమూరు తాలూకా కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలుగోటి మధు నెల్లూరులో ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌తో కలసి ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి నివేదించటం జరుగుతుందని తెలియజేశారు. ఇతర ఎపిఎన్‌జిజిఒస్ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు



ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సహకారంతో కావలి రాజీవ్ నగర్ పి. హెచ్.సి.లో బుధవారం గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ ద్వారకానాథ్ చౌదరి, గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీ వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ద్వారకానాథ్‌చౌదరి, డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, మాతృ మరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని, భ్రూణహత్యలు నివారించాలని, గర్భిణులకు అనేక వైద్య సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు.

ఆర్‌డిఒకు జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వి.కె.శీనా నాయక్‌కు కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) బుధవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లి శీనానాయక్‌కు, పుష్పగుచ్ఛం అందజేసి, కేక్ కట్ చేసి తినిపించారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఎఎస్‌పేటలోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు టిడిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేపు వస్త్రాలు కప్పి పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి, మండల టిడిపి నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి, ఏలూరి మాల్యాద్రి నాయుడు, కందర్ల శ్రీహరి నాయుడు, అల్లంపాటి మాధవరెడ్డి, షేక్ జిలాని భాషా, దేవరాల హజరతయ్య, పద్దయ్య, పైడి శ్రీనివాసులు, షేక్ షబ్బీర్, డాక్టర్ షేక్ ఖాజామియా, బాబు, నీలం గోవిందయ్య, షేక్ ఖాదర్ బాషా, సురేష్, కృష్ణారెడ్డి, మాబులు సుబ్బారెడ్డి, అఫ్జల్, అస్లాం పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయంలో సందర్శన

ప్రజాశక్తి-అనంతసాగరం : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని సోమశిలలోని సోమేశ్వర ఆలయాన్ని బుధవారం ఎండోమెంట్ సిఇ జి.వి.ఆర్.శేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం పునర్నిర్మాణ వ్యయంపై అధికారులతో చర్చించారు. ఆలయానికి ప్లాన్, ఎస్టిమేట్లు వేయాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప, గుంటూరు జోన్ డిఇ జనార్దన్‌రావు, జిల్లా ఎఇ మురళి, జిల్లా స్థపతి సురేంద్ర, దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఖన్నపల్లిలో నూతనంగా నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను టిడిపి మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ ప్రారంభించారు. తాగునీటి సమస్యతో అల్లాడుతున్న గ్రామస్తులకు ఊరట లభించింది. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రం నాగేశ్వరరావు, మదుసూదన్ రెడ్డి వెంకటేశ్వర్లు, దుద్దుగుంట జయరామిరెడ్డి, గుమ్మ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

పందుల పెంపకందారులతో కమిషనర్ చర్చలు

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం సాయంత్రం పందుల పెంపక యజమానులతో కావలి పురపాలక సంఘ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా వారిని, పెంచుతున్న పందులను, కావలి పట్టణంలో వదిలి వేయకుండా ఊరికి దూరంగా వాటిని తరలించాల్సిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు

రూ.60వేలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్యాన్నదాత సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ ట్రస్టు ద్వారా మున్సిపల్ పరిధిలో మృతి చెందిన ఆరు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున రూ.60వేలు అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పరిధిలోని బొజ్జ సుబ్బారెడ్డి, 11వ వార్డు పరిధిలోని పాశం వెంకటేశ్వర్లు, 16 వార్డు పరిధిలోని మురుముప్పు మాలకొండయ్య, 18వ వార్డు పరిధిలోని సగిలమాల జగ్గయ్య, కోలా చిన్నపెంచలయ్య, 22వ వార్డు పరిధిలోని అన్నలూరి మాలకొండయ్య జటిలం మృతి చెందారు. ఆ కుటుంబాలకు కంచి పరమేశ్వర్‌రెడ్డి తమ సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున రూ.60వేలు అందజేశారు. ఆత్మకూరు పేద కష్టాలు తీర్చడానికి తానున్నాను అంటూ అండగా నిలుస్తున్నారని పట్టణ ప్రజలు కొనియాడుతున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని జెడిపి హైస్కూల్లో అమ్మ పేరుతో మొక్కలు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడిపి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంపిఎస్‌ఎస్ శ్రీధర్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి -2 సయిదుప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్ పిలు ఇ జల్లిందర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నేత హరిబాబు ఉత్తరక్రియలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 31వ వార్డు టిడిపి నేత మజ్జిగ హరిబాబు ఉత్తరక్రియల కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నివాళి అర్పించారు. బుధవారం వైకుంఠపురంలోని హరిబాబు నివాసానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి


కార్మికుల కోర్కెలు దినోత్సవం సందర్భంగా పలు మండలాల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేత



కావలిలో...

ప్రజాశక్తి-కావలి

సిఐటియు ఆల్ ఇండియా పిలుపు మేరకు కార్మికుల కోర్కెల దినోత్సవం సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలోని అన్నిరంగాల కార్మికులకు ఉన్న అన్నిరకాల సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిఐటియు డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కావలి సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో కార్మికులు ఏరియా ఆసుపత్రి నుండి ట్రంకు రోడ్డు మీదుగా ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ వికె శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనా బేగం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు కోర్కెల దినోత్సవం జరుగుతుందని, ఈ సందర్భంగా అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి, సెంటర్లను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనం రూ.26వేలుగా ఇవ్వాలని కోరారు. 42 రోజుల సమ్మె కాలంలో గత ప్రభుత్వం మినిట్స్‌లో అంగీకరించిన అంశాలపై జిఒలు ఇవ్వాలని, ఐసిడిఎస్, ఆశా, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేయరాదని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా కాలంలో తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ చట్టాల వల్ల కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, నిరసన చేసే హక్కులు కోల్పోతారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రఘురావమ్మ, విజయలత, హిమబింధు, ధనలక్ష్మీ, ఆశ యూనియన్ నాయకులు వసుంధర, గాయత్రి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు తురక సీనయ్య, ఒంగోలు రమేష్ పాల్గొన్నారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్దానాలకు వెంటనే జిఒలు విడుదల చేయాలని సిఐటియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ సంధానికి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల అధ్యక్షులు గడ్డం నాగేశ్వరరావు, అంగన్‌వాడీ మండల కార్యదర్శి ప్రమీల అనుబంధ సంఘాలతో వినతిపత్రం అందజేశారు. జయలక్ష్మి, మహబూబ్ జాన్, పద్మ, రవణమ్మ, లక్ష్మి, రత్నమ్మ, ఆదిలక్ష్మి, రమాదేవి, రత్నకుమారి, శ్రీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీతారామపురంలో

ప్రజాశక్తి-సీతారామపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పిన మాట ప్రకారం అంగన్‌వాడీ కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని సిఐటియు మండల నాయకుడు కోడె రమణయ్య డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ వర్కర్ల కోర్కెల దినోత్సవం సందర్భంగా వారి సమస్యల పరిష్కారం కోసం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.



దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌కు అంగన్‌వాడీ కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలంటూ వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు గోపీచంద్, రమేష్, సిపిఎం నాయకులు మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలం సిపిఎం ఆధ్వర్యంలో బోగోలు మండలంలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు తిప్ప ఆటోస్టాండ్ వద్ద నుండి ఎంపిడిఒ కార్యాలయం వరకు బుధవారం ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ఎంపిడిఒకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బోగోలు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో స్కీమ్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీలు 42రోజులు సమ్మె చేసి సాధించుకొన జిఒలను అమలు చేయాలని, జులై నుండి జీతాలు పెంచి ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు సునీత, నూర్జహాన్, సుబ్బమ్మ, జ్యోతి అరుణ, ఆదిలక్ష్మి, పర్వీన్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.



వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సిఐటియు మహిళా నాయకురాలు రజియా ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి తమ డిమాండ్‌లకు సంబంధించిన వినతిపత్రాన్ని తహశీల్దార్ అరుణాదేవికి అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యాకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున కోరారు. బుధవారం జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా వివిధ సంఘాల కార్మికులతో సిఐటియు ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు షేక్ మునీర్ అహ్మద్, నాయకులు రాధయ్య, రాజయ్య, సునీల్, మాలాద్రి, మల్లికార్జున, ప్రసాద్, గాంధీ, శ్రీనివాసులు, రాజారాం, రాము, కవిత, సుమ వెంకట రమణమ్మ, అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, ఆటో, హామాలి కార్మికులు పాల్గొన్నారు.

ఏ సమస్య వచ్చినా అండగా ఉంటా..



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : తనను ఎంఎల్‌ఎగా అఖండ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ వాసులకు ఏ సమస్య వచ్చినా నేరుగా తన వద్దకు రావాలని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామంలో మొహర్రం పండుగ సందర్భంగా నూతనంగా నిర్మించిన పీర్ల చావిడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మేళతాళాలతో గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో బుచ్చి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, సీనియర్ నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు ఉప్పాల మహేంద్ర, సుధాకర్, రియాజ్, సలీం, ఓడా పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



ప్రజాశక్తి-అనంతసాగరం : ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని బిటిఎ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని రేవూరు, కొత్తపల్లి అనంతసాగరం, చిలకలమర్రి, కామిరెడ్డిపాడు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో బిటిఎ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు రొట్టె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ, బిటిఎ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఊట్ల.రఘు, మండల నాయకులు బాలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలయ్య, మురళి, డాక్టర్ ఎం.ప్రసాద్, వెంకటరమణ, పెంచలయ్య, పెంచలరావు పాల్గొన్నారు.

బీద రవిచంద్రను కలిసిన 'గాదంశెట్టి'



ప్రజాశక్తి-కావలి : నెల్లూరులో టిడిపి జాతీయ కార్యదర్శి బీద రవిచంద్రను 30వ వార్డు ఇన్‌ఛార్జ్ గాదంశెట్టి వేణుగోపాల్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 7వ వార్డ్, పోలు వెంకటేశ్వర్లు, ఆరవ తలసి రాంబాబు యాదవ్, అత్మకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలుచోట్ల మంత్రి 'ఆనం' జన్మదిన వేడుకలు



మొక్కను నాటిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని అన్నపూర్ణాసమేత విశ్వేశ్వరాలయంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆనం రామనారాయణరెడ్డి పేరిట పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన నిండునూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 18వ వార్డు కౌన్సిలర్ గంధళ్ల వేణు ఉన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. రాష్ట్ర టిడిపి నాయకులు దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రమణమ్మ, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి, కేత విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఐవి రమణారెడ్డి, గొట్టి గుండాల బుజ్జిరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, దోర్నాదులు సురేష్ బాబు, తోట సుబ్బారావు, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, గౌస్ బాషా, మాదాల శ్రీనివాసులు నాయుడు, గంధళ్ల వేణు, కొప్పోలు రమాదేవి, నాయకులు చిట్టమూరు వెంకటేశ్వర్ల రెడ్డి, వంగళ్ల వెంకటేశ్వర్లు, వీరపరెడ్డి సుదర్శన రెడ్డి, తోట చిన్న తోడేటి వెంకటయ్య, పి జయకర్, వల్లూరు వెంకటరమణారెడ్డి, దండు ప్రవీణ్, తాటిపర్తి పెంచలయ్య, మాజీ కౌన్సిలర్ రేష్మ, షబ్బీర్, హయాత్ భాషా, దాసరి మధు, చెరుకూరు తిరుపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని విజయవాడలోని గేట్ వే హోటల్‌లో బుధవారం ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆనంను కలిసిన వారిలో ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మర్రిపాడు టిడిపి అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వీరపరెడ్డి సుదర్శన్ రెడ్డి తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఏలూరు మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : బస్టాండ్ సెంటర్లో మండల టిడిపి నాయకులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాణాసంచాలు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ఆనం రామనారాయణరెడ్డి తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్‌పిటిసి గంగపట్నం శేఖరయ్య, కర్నాటి రవీంద్రారెడ్డి, బాణా శ్రీనివాసులు రెడ్డి, షేక్ బాబు, పిట్టు పట్టాభిరామి రెడ్డి, గోతం వెంకటేశ్వర్లు, భాస్కర్ నాయుడు, ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఉక్కాల శ్రీనివాసులు, సూరాయిపాలెం పవన్ కుమార్, జనసేన నాయకులు మావిళ్ల ఆనందరావు, శేషయ్య, కాకు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌చౌదరి, పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 72వ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మాజీ టిడిపి మండల అధ్యక్షులు నారాయణ, మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు తిక్కవరం టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి మాడుపూరు చంద్రబాబు, నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మర్రిపాడు గ్రామ ఉపసర్పంచ్ చెన్నప నాయుడు, జనసేన మండలాధ్యక్షులు ప్రమీల ముప్పాళ్ళ వెంకట్ చౌదరి, శ్రీనివాసులునాయుడు, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వెంగయ్య, ప్రసాద్, నరేష్, చిన్నా జనసేన, నందవరంలో సీనియర్ నాయకులు కోనంకి శ్రీనివాసులు నాయుడు, నెర్ధనంపాడులో టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జి ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో,



సింగనపల్లిలో ఆవులపోలు ప్రసాద్, బూదవాడలో బంకా సుబ్బారెడ్డి, తిక్కవరంలో యూనిట్ ఇన్‌ఛార్జి చంద్రబాబు, పొంగూరులో రామచంద్రయ్య, నాగినేని గుంటలో మర్రిపాడు గ్రామ సర్పంచ్ షేక్ బీబీజాన్ వారిభర్త నాయబ్రసూల్ గ్రామస్థుల ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకులు లక్ష్మి నరసయ్య, ఇమామ్ ఖాసీం, మండల ఎస్‌సిసెల్ నాయకులు పోలయ్య, పడచల శ్రీనివాసులు, బాల కొండారెడ్డి, రవీంద్ర సురేష్, ఓబులేసు పాల్గొన్నారు.

ఐక్యతతో మళ్లీ ప్రభుత్వాన్ని నిలబెడతాం..

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కోల్పోయిందని, అందరూ కలిసికట్టుగా కష్టపడడం ద్వారా మళ్లీ ప్రభుత్వాన్ని సాధించుకోవచ్చని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వైసిపి ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఎల్‌సిలు మేరిగ మురళీధర్, బల్లి కళ్యాణచక్రవర్తి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, పలు నియోజకవర్గాల వైసిపి ఇన్‌ఛార్జులు ఎమ్‌డి ఖలీల్, మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందజేసి ఎక్కడో చిన్న లోపాల వల్ల ప్రభుత్వాన్ని కోల్పోయామని, దాంతో నాయకులు, కార్యకర్తలు కొంచెం ఢీలా పడ్డారని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం జిల్లాలోని అందరం వైసిపి నాయకులందరం సమిష్టిగా కార్యాచరణ సిద్ధం చేసుకుని ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తున్నామన్నారు. సమిష్టి కార్యాచరణ ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసుకోవచ్చని అందరి తెలిపి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ కార్యకర్తల ముందుకు వచ్చి ధైర్యం చెబుతున్నామని తెలిపారు. ఎవరికైనా గొడవలు జరిగినా, విధ్వంశాలు జరిగినా, శిలఫలాకలు ధ్వంసం చేసినా గుర్తు పెట్టుకుని వాళ్లతో మళ్లీ కట్టించే విధంగా చర్యలు చేపడుతామన్నారు. జిల్లా వైసిపి కలిసికట్టుగా ఉండి ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా తమ కుటుంబంలో రాజకీయాల్లో ఉందని, గెలుపోటములు సాధారణమేనన్నారు. తమ తండ్రి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి నాలుగు సార్లు ఎంపిగా విజయం సాధించినా రెండుసార్లు ఓటమి చెందారని, తమ బాబాయ్ చంద్రశేఖర్ రెడ్డి మూడుసార్లు ఎంఎల్‌ఎగా గెలుపొందారని, మూడుసార్లు ఓటమి చెందారన్నారు. తమ కుటుంబం నాలుగు దశాబ్దాల రాజకీయాల్లో న్యాయం కోసమే మాత్రమే పనిచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైసిపి నాయకులపై రకరకాలుగా కేసులు పెడుతూ వారి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది ఏమాత్రం సహించే విషయం కాదన్నారు. దానిపై జిల్లా నాయకత్వం సమిష్టి కార్యాచరణను సిద్ధం చేసుకుని ఎవరికి ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం, వైసిపి నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం తాను బాధ్యత తీసుకుంటున్నానని, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, పీర్ల పార్థసారధి, పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, పి.రాజ్యశ్వరమ్మ, ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, కంటాబత్తిన రఘునాథరెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



ప్రజాశక్తి-ఉదయగిరి : మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలీ, తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కిట్స్ పంపిణీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అన్ని తరగతుల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన కిట్స్ పంపిణీ చేశారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనానికి సంబంధించి ఎగ్స్, చిక్కి, రైస్, రాగి జావా రిజిష్టర్‌లను విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన హాజరు రిజిష్టర్‌లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తూ విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచి శుచికరంగా భోజనం తయారు చేయాలని వంట కట్టెల పొయ్యిపై కాకుండా గ్యాస్ స్టవ్‌లపై చేయాలని మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు ఎస్.కె.ఆసిఫాకు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి -1, 2, వెలగపాడు సచివాలయాల్లో ఎంపిడిఒ రంగ సుబ్బారాయుడు బుధవారం ఆకస్మి తనిఖీలు నిర్వహించారు. అనంతరం సచివాలయ సిబ్బంది రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్‌లోని ఇన్ అండ్ అవుట్ 100శాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సచివాలయంలోని అన్ని శాఖలకు సంబంధించిన రిజిస్టర్‌లను కచ్చితంగా మైంటైన్ చేయాలని యూనిఫారం కచ్చితంగా ధరించాలని సూచనలు జారీ చేశారు.

విత్తనాలు పంపిణీ



ప్రజాశక్తి-ఉదయగిరి : రైతులకు పచ్చి రొట్ట విత్తనాలను మండల వ్యవసాయ శాఖ అధికారి బాలాజీ నాయక్ పంపిణీ చేశారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ ఆవరణంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో ఆయన మండల రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల రైతులు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందజేసే విత్తనాలను తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ రైతు సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు పొందాలని కోరారు. రైతులు సకాలంలో విత్తనాల శుద్ధి చేసుకుంటూ భూసార పరీక్షలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మండల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.